# ‘అల్లాకే మార్ మే ఆవాజ్ నహీరహాతీ’’

ముస్లీం మతంలో ఒక గొప్పదైవ రహస్యాన్ని, దైవశక్తిని పేర్కొనే ఒక గొప్ప సూక్తి ఉన్నది. అది “అల్లాకే మార్ మే ఆవాజ్ నహీ రహాతీ” అంటే అల్లా అంటే భగవంతుడు, మార్ అంటే దెబ్బకొట్టుట, ఆవాజ్ అంటే గొంతు లేదా శబ్దం, నమీరహాతే అంటే వినిపించదు. అనగా “భగవంతుడు కొట్టే దెబ్బలో శబ్దం ఉండదు.” సూక్ష్మంగా చెప్పాంటే “శబ్దం లేకుండా భగవంతుడు దెబ్బకొడతాడు.”

మనిషి తనదైన దినచర్యలోనో, జీవిత విధాన పద్ధతిలోనో, జ్ఞానంతోనో, అజ్ఞానంతోనో వ్యవహరిస్తుంటాడు. కొంత మంది తమ మేధాశక్తిని, యుక్తిని, ఉపయోగించి అధర్మ కార్యాలు, అధర్మ మాటలు ఆచరిస్తూ తాము చాలా తెలివైన వారిమి కనుక అతా చేశాము. ఇలా వ్యవహరించి లాభం పొందాము అని లోలోపల సంతోషపడిపోతుంటారు. అంతేకాకుండా తమ పద్ధతులన్నీ భగవంతుడు మెచ్చుచున్నాడు కనుక దిన దిన ప్రవర్ధిమానమైన అభివృద్ధిని పొందుచున్నామని భావిస్తుంటారు. మనిషిలా భగవంతుడు దేనికి తొందరపడడు. ఈయన చాలా సహనశీలి. ఎంతోకాలం ఓర్చుకొంటాడు, సహిస్తాడు. చివరికి ఏదో ఒకరోజు ఏదో ఒక క్షణంలో తనదైన శిక్షాస్మృతిని అమలు పరుస్తూ నిశ్శబ్దంతో కూడిన ఒక భయంకరమైన దెబ్బని కొట్టేస్తాడు. అది ఆకస్మిక దెబ్బ. కాని ఎలాంటి శబ్ద జాడలు ఉండవు. ఈ దెబ్బతో మనిషి జీవితంలో కోలుకోలేని దెబ్బ తింటాడు. భగవంతుడనేవాడు ఉన్నాడు, అతని శిక్షకి గురికాకూడదని భావన ఉన్న మనిషి నిత్య ధర్మాచరణతో జీవించి, దైవ ఆశీస్సులతో అతి గొప్ప లాభాలు పొందును. మనిషి అధర్మ మార్గంలో యితరుల ఉసుర్లతో పొందే లాభం చాలా తాత్కాలికం. ప్రకృతి హర్షించని మార్గాలను లాభమార్గాలుగా ఆచరించే వారికి ఈ దైవ దెబ్బతగలక తప్పదు.

**– పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key